# అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- జోరుగా బీఆర్ఎస్‌లోకి చేరికలు



పాలకుర్తి:బీఆర్ఎస్‌లో చేరిన పెద్దవంగర మహిళలతో మంత్రి

పాలకుర్తి, నవంబర్ 7 : ప్రభుత్వంతోపాటు పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నచ్చి బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని పం చాయతీరాజ్‌శాఖ మంత్రి, పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాఘవపురం గ్రామానికి చెందిన బీజేపీ మండల యూత్ అధ్యక్షుడు పూజారి మహేశ్, పాలకుర్తికి చెందిన ఎడవెల్లి పెద్ద సోమయ్య, తొర్రూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పసులాది యాకస్వామి, పసులాది ఆంజనేయులు, రేగుల రాములు, ముదిరాజ్ కులస్తులు, చెన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిట్టల పెద్ద కొండయ్య, పండుగ నర్సయ్యలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలు గడపగడపకూ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎల్లలు తెలియని నాయకులు ఎన్నికల బరిలోకి వస్తున్నారని, వారికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే స్థితిలోలేరన్నారు. అభివృద్ధికి పట్టం కట్టాలన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, బీఆర్ఎస్ యూత్ నాయకుడు కమ్మగాని వెంకటేశ్ పాల్గొన్నారు.

### మంత్రి ఎర్రబెల్లికి మద్దతు

పాలకుర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొడకండ్ల మండలం రామన్న గూడేనికి చెందిన శ్రీకృష్ణ గొర్రెల పెంపకందారుల సంఘానికి చెందిన 41కుటుంబాల యాదవ సంఘం సభ్యులు మంగళవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి మద్దతు తెలిపారు. రాయపర్తి మండలం కొలన్‌పల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, పెద్దవంగరకు చెందిన పలువురు మహిళలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి మద్దతు తెలిపారు.

### బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ మహిళా నాయకురాలు

రాయపర్తి/పెద్దవంగర, నవంబర్ 7 : మండలంలోని కేశవపురం గ్రామ శివారులోని జగ్యాతండాకు చెందిన కాంగ్రెస్‌పార్టీ మహిళా నాయకురాలు లకావత్ గంగమ్మ మంగళవారం మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, గ్రామ అధ్యక్షుడు పున్నమయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

### మంత్రి ఎర్రబెల్లికి మహిళల మద్దతు..

పెద్దవంగర : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రామచంద్రు తండా మహిళలు మద్దతు ప్రకటించారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి దయాకర్‌రావు సమక్షంలో మహిళలు బీఆర్ఎస్ చేరారు. అభివృద్ధి చేస్తూ నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకులను ఆశీర్వదించాలన్నారు.



కామారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న తీగల దయాకర్

## బీఆర్ఎస్‌దే విజయం

దేవరుప్పుల, నవంబర్ 7 : ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావు భారీ మెజార్టీతో గెలుస్తాడని మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. మంగళవారం కామారెడ్డిగూడెంలో మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మండల వ్యాప్తంగా ఇంటింటా ప్రచారం ప్రారంభించాలని సూచించారు. మండల నాయకుడు మనోహర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, రైతు బంధు సమితి సభ్యుడు నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, బిళ్ల యాదవరెడ్డి, గుండె రమేశ్ పాల్గొన్నారు.

### స్వలాభం కోసమే పార్టీ మారిన రవీందర్

తన స్వ లాభం కోసం గతంలో కాంగ్రెస్ నుంచి మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కామారెడ్డిగూడానికి చెందిన ఓడపెల్లి రవీందర్ పార్టీ అభివృద్ధికి ఎన్నడూ కృషిచేయలేదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి అన్నారు. మంగళవారం కామారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు దూరంగా ఉన్నాడని తెలిపారు. ప్రస్తుతం తిరిగి తన స్వలాభం కోసం సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రవీందర్‌తో పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. గ్రామపార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, కార్యదర్శి మహేశ్, బిళ్ల యాదవరెడ్డి, మొల్గూరి సోమయ్య, పరశురాములు, గుండెబోయిన రమేశ్, మహేందర్ పాల్గొన్నారు.

## గీతకార్మికుడికి గాయాలు

పాలకుర్తి నవంబర్ 7 : కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు పై నుంచి పడిన ఘటన మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బొడిగెశారల యాదగిరి రోజువారీగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా జారి కింద పడటంతో తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పాలకుర్తి, నవంబర్ 7 : మండలంలో శాతపురం శ్రీబాల సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలో అవార్డులు అందుకున్నట్లు కరాటే మాస్టర్ బాలుకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ షొటాకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. క్రీడాకారులు అశ్విని, నిహారిక, వరుణ్‌కుమార్‌లకు బంగారు పతకాలు, దివ్య, శ్రావణి వెండి పతకాలు అందుకున్నట్లు తెలిపారు. వీరికి షొటాకాన్ కరాటే చైర్మన్, హీరో సుమన్, తల్వార్, జల్లాల శ్రీనివాస్‌రావు అవార్డులు అందజేశారు.

## 'ఆరోగ్యమే మహాభాగ్యం'

తొర్రూరు, నవంబర్ 7 : ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డాక్టర్ రాజ్‌కుమార్, కొమ్మనపల్లి పాఠశాల హెచ్ఎం రాయిపెల్లి యాకయ్య సూచించారు. మంగళవారం కొమ్మనపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపులో ప్రజలకువైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వైద్యులు సూచించారు. సర్పంచ్ పాడ్యా రమేశ్, పంచాయతీ సెక్రటరీ లెనిన్, ఏఎన్ఎం శారద, ఆశ వర్కర్ నీల, అంగన్‌వాడీ టీచర్ సునీత, ఆయా గుమ్మీ పాల్గొనారు.

## పిల్లల కోసం 'తొలిమెట్టు'

తొర్రూరు, నవంబర్ 7 : పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొలగాని రాములు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం తొలిమెట్టు సామాజిక ఉద్యమంలో భాగంగా వలంటీర్ల నియామకానికి శిక్షణ శిబిరాన్ని డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాములు పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక విద్యా ప్రమాణాలను పటిష్ట పరిచేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి శనివారం గంట పాటు విద్యార్థులకు వివిధ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. దీంతో విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పీ రోహిణి, ఏ వెంకటరమణ, అధ్యాపకులు బీ రెడ్డి, సునీత, రమేశ్, అంజుమ్ ఆరా, సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాములు

## ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక

పాలకుర్తి రూరల్, నవంబర్ 7 : మాదిగ రాజకీయ పోరాట సమితి పాలకుర్తి నియోజకవర్గ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు బీఎన్ రమేశ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా చెరిపెల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుండె కుమార్ , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా తీగల ఎల్లమ్మలను నియమించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికాయల చిరంజీవి, ప్రచార కార్యదర్శి సంపత్, జనగామ జిల్లా అధ్యక్షుడు గాదెపాక నాగరాజు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న జాతీయ అధ్యక్షుడు రమేశ్



చుక్కా రామయ్యను పరామర్శిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

## చుక్కా రామయ్యను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, నవంబర్ 7 : ప్రముఖ విద్యావేత్త, గూడూరు ని వాసి డాక్టర్ చుక్కా రా మయ్యను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప రామర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని చుక్కా రామయ్య నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు చుక్కా రామయ్యకు వివరించి ఆశీస్సులు తీసుకున్నారు. రామ య్య వయోభారానికి తోడు అనారోగ్య సమస్యతో బాధపడుతున్నట్లు మం త్రి తెలిపారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## క్రీడాకారిణి స్వాతికి ఆర్థిక సాయం

రాయపర్తి, నవంబర్ 7 : మండలంలోని సూర్యతండాకు చెందిన జూడో క్రీడాకారిణి మునావత్ స్వాతి ఇటీవల జాతీయ పోటీలకు ఎంపికైంది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పంపిన ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం స్వాతికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, ఉపాధ్యక్షుడు సతీశ్, గుగులోత్ జాజునాయక్, ఎంపీటీసీ వెంకన్న, సర్పంచ్ జగన్, నాయకులు సుధాకర్, కిరణ్, గౌస్‌నాయక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# పొలిటికల్ టూరిస్టులను నమ్మొద్దు

- వాళ్లు ఎన్నికల కోసం మాత్రమే వచ్చిపోతారు..
- ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు
- పెద్దవంగరలో ఇంటింటా ప్రచారం

పెద్దవంగర, నవంబర్ 7 : ఎన్నికల కోసం మాత్రమే వచ్చే టూరిస్టులాంటి వాళ్లను నమ్మొద్దని, ఎన్నికల కోసం మాత్రమే వాళ్లు వచ్చి వెళ్తారని మంత్రి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి, స్థానిక నాయకులతో కలిసి వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో ర్యాలీగా వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ అమూల్యమైన ఓటును రైతు సంక్షేమం కోరే రైతు బంధుకా.. రాబంధులకా..? నిర్ణయం తీసుకోవాల్సిందిగా మీరేనని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్ట కాలం తప్పదని, అభివృద్ధికి పాటుపడే ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. అలాగే చిట్యాలలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీ రాజేశ్వరి పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా మ్యానిఫెస్టో ప్రవేశపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డుతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. ప్రజల మనిషిగా నిత్యం ప్రజలతో ఉండే మంత్రి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వే యాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మం డల నాయకులు గోపాల్‌రావు, సోమేశ్వర్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐల య్య, సంజయ్, యాదవ సంఘ మండల నాయకులు శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగమూర్తి, ఉపసర్పంచులు రాము, లచ్చమ్మ, మాజీ ఎంపీటీసీ రహీముద్దీన్, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, వెంకన్న, సమ్మయ్య, ఇబ్రహీం, సోమయ్య, రాజుయాదవ్, యూత్ నాయకులు హరీశ్‌యాదవ్, అనుదీప్ పాల్గొన్నారు.



పెద్దవంగర : ప్రచారంలో పాల్గొన్న ఉషాదయాకర్‌రావు, శ్రేణులు

### ఎర్రబెల్లిని ఆశీర్వదించండి

పాలకుర్తి, నవంబర్ 7 : ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పని చేసే నేత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఈ ఎన్నికల్లో మరో సారి ఆశీర్వదించాలని జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్ ప్రజలను కోరారు. మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోరుతూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు మంగళవారం మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, కమ్మగాని రమేశ్, పన్నీరు సారంగపాణి, అశోక్, యాకూబ్, వెంకన్న, సోమనర్సయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.